**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.18-05-2026 సోమవారం ఉదయం గం.11-00 లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశము**

***

1/5- విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో ప్రజారోగ్య శాఖ నందు పని చేయుచున్న అవుట్ సోర్సింగ్ క్లీన్ ఎన్విరాన్మెంట్ వర్కర్లు వారి వేతనముల పెంపుదలకు మరియు వారి కోర్కెలు పరిష్కారము కొరకు ది.13-07-2025 నుండి 22-07-2025 వరకు 10 రోజుల కాలము సమ్మె నిర్వహించినారు.

గౌరవ రాష్ట్ర ప్రభుత్వము వారు, G.O.Rt.137, తేది.10-02-2026 గా గల ఉత్తర్వులందు – అర్బన్ లోకల్ బాడీస్ (ULBs) నందు ది.13-07-2025 నుండి 22-07-2025 వరకు 10 రోజుల పాటు స్ట్రైక్ లో పాల్గొనిన అవుట్ సోర్సింగ్ క్లీన్ ఎన్విరాన్మెంట్ వర్కర్లకు సదరు 10 రోజులకు శలవుగా మంజూరు చేయవలసినదిగా తెలిపి, అంతే సమానముగా స్ట్రైక్ లో పాల్గొనిన అవుట్ సోర్సింగ్ క్లీన్ ఎన్విరాన్మెంట్ వర్కర్లు – శెలవు దినములలో వారి విధులను నిర్వహించవలసినదిగా ఆదేశములను జారీ చేసినారు.

కావున, సదరు ప్రభుత్వము వారి ఉత్తర్వులననుసరించి విజయవాడ నగర పాలక సంస్థ నందు ది.13-07-2025 నుండి 22-07-2025 వరకు 10 రోజుల పాటు స్ట్రైక్ లో పాల్గొనిన అవుట్ సోర్సింగ్ క్లీన్ ఎన్విరాన్మెంట్ వర్కర్లకు వారు స్ట్రైక్ లో పాల్గొనిన రోజులను శలవుగా మంజూరు చేయుటకు మరియు అంతే సమానముగా శెలవు దినములలో (పబ్లిక్ హాలీడేస్ లో) వారిచే విధులను నిర్వహింపచేయుటకు, సదరు సమ్మె చేసిన కాలమునకు వేతనములు చెల్లించుటకు గాను అనుమతి కోరుచూ, గౌరవ కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవటమైనది మరియు సదరు G.O.ను రికార్డు చేయగలందులకు అనుమతి కోరడమైనది.
(Rc.F15-108796/2026)

సెక్రటరీ, 18/5/26
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
జిల్లా కలెక్టర్, కృష్ణా వారికి.

నకలు: అందరు అధికారులకు,
" : కమీషనరు గారి టేబుల్ నకు,
" : నోటీసు బోర్డునకు.

## పుర పరిపాలనా శాఖ

నుండి:
శ్రీమతి కె.వసంతలక్ష్మి, బి.కామ్.,
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు కలెక్టర్, NTR జిల్లా.

**ఆర్ సి. ఎమ్2-103325/2021, తేది.18-05-2026**

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – కౌన్సిల్ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.18-05-2026 సోమవారం ఉదయం గం.11-00 లకు జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశపు తీర్మానము పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు.

నకలు: కమీషనరు గారి టేబుల్ నకు.

**ది.18-05-2026న జరిగిన కౌన్సిల్ వారి సమావేశపు తీర్మానము**

| | |
|---|---|
| 1/5 | ఆమోదించుచూ రికార్డు చేయడమైనది. |

సం./- డా. జి. లక్ష్మీశ,
ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు కలెక్టర్, NTR జిల్లా.

// నకలు //

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.